GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 318 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : జులై-09-2024 | పేజీలు : 3

అతిపెద్ద పార్టీగా అవతరించిన లెఫ్ట్ కూటమి

టీ మీడియా, జులై 8, పారిస్ :

ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో వామపక్ష, ప్రగతి శీల కూటమి న్యూపాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్) అత్యధిక సీట్లు సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్‌పిఎఫ్ 187 సీట్లు సాధించగా, మాక్రాన్ రీనైజాన్స్ పార్టీ 159 సీట్లు, నేషనల్ ర్యాలీ 142 సీట్లు సాధించాయి. అయితే 577 సీట్లు ఉన్న ఫ్రాన్స్ పార్లమెంటులో ఏ పార్టీ పూర్తిస్థాయిలో మెజారిటీ సాధించలేకపోయింది. సాధారణ మెజారిటీకి 289 స్థానాలు కావాల్సి వుంది.ఫ్రాన్స్ పార్లమెంట్ ఎన్నికల్లో లెఫ్ట్ జయకేతనం ఎగురవేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసిన సంగతి తెలిసిందే.తాము పరిపాలనకు సిద్ధంగా ఉన్నాయని ఫ్రాన్స్ వామపక్ష నేత జీన్ లూక్ మెలెన్‌చోన్ తెలిపారు. లెఫ్ట్ కూటమి విజయంతో పారిస్ వీధుల్లో హర్షధ్వానాలు మిన్నంటాయి. స్టాలిన్ రగాడ్ స్క్వేర్ సమీపంలో తన మద్దతుదారులతో జీన్ లూక్ మాట్లాడారు. ఈ ఫలితాలు దేశంలోని ప్రజలకు భారీ ఉపశమనాన్ని కలిగించాయని అన్నారు.ఎన్నికల ఫలితాల అనంతరం ఫ్రాన్స్ ప్రధాని గాబ్రియేల్ అట్టల్ తన రాజీనామాను సమర్పించేందుకు అధ్యక్ష భవనానికి చేరుకున్నారు. అయితే ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ రాజీనామాను ఆమోదించారా లేదా అనేది తెలియాల్సి వుంది.ఎన్నికల ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని గ్రీన్ పార్టీ సభ్యులు, ఆర్థిక మంత్రి హబెక్ పేర్కొన్నారు. అయితే ఇవి సవాలును కూడా విసురుతాయని అన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి..

జగన్, షర్మిలతో తల్లి విజయమ్మ

టీ మీడియా, జులై8 , హైదరాబాద్:

వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్ జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ?దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు కడప జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని ఇచ్చారు.వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు తమకు పండుగ రోజని.. అలాగే కోట్లాది కుటుంబాలు ఇవాళ మహానేతను జాపకం చేసుకుంటున్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రాజన్న పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం తమకు శిరోధార్యం అని కీర్తించారు. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో చూపిన ధైర్యసాహసాలు తమకు మార్గం అని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా చివరివరకూ తాము కృషి చేస్తామని తెలిపారు.అనంతరం వైఎస్ఆర్ తనయ వైఎస్ షర్మిల కూడా ఇడుపులపాయకు చేరుకుని తండ్రి రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు. ఆమెతో కూడా తల్లి విజయమ్మ పాల్గొనడం ఆసక్తిని కలిగించింది. ఒక తల్లిగా ఇద్దరు బిడ్డలను సమానంగా చూస్తానన్న సందేశాన్ని దివంగత నేత వైఎస్ఆర్ ఘాట్ సాక్షిగా తెలిపారు. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు భర్త అనిల్, కొడుకు, కోడలు, కుమార్తె, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ ఘాట్ లో తండ్రికి నివాళి అర్పించిన తరువాత వైఎస్ షర్మిల మంగళగిరి బయలుదేరి వెళ్లారు.

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై
సీఎం సమావేశం

యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆదేశం

టీ మీడియా, జులై8 , హైదరాబాద్:

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాలకు ముందే ఈ నెల 23లోపు యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల, విద్యాశాఖల అధికారులతో పాటు పారిశ్రామికరంగ ప్రముఖులకు సూచించారు. వాటిని పరిశీలించి 24గంటల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సీఎం సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులు, ప్రముఖల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బీ తరహాలో ఓ బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని సీఎం నిర్ణయించారు. యూనివర్సిటీలో ఏం కోర్సులు ఉండాలి.. ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ ఐదురోజులకోసారి సమావేశం కావాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా..? ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా? మరేదైనా విధానం అనుసరించాలా ? అనే అంశంపై పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని, వ్యవహారాలకు పరిశ్రమలశాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా వ్యవహరిస్తుందని వివరించారు.

10 నుండి 12వ తేదీ వరకు

కల్యాణ వేంకటేశ్వరస్వామి సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు

టీ మీడియా, జులై8 ,తిరుపతి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీవారి సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 10 నుండి 12వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి.ఇందులో భాగంగా మూడు రోజుల పాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు.జూలై 10న పెద్ద శేష వాహనం, జూలై 11న హనుమంత వాహనం, జూలై 12న గరుడ వాహనంపై స్వామివారు రాత్రి 7 నుండి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

జూలై 13న పార్వేట ఉత్సవం :

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాల మరుసటి రోజైన జూలై 13వ తేదీన పార్వేట ఉత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీవారిమెట్టు సమీపంలోని మండపంలో ఉదయం 7 నుండి ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆస్థానం, పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు :

జూలై 11వ తేదీన తిరుప్పావడసేవ, జూలై 10 నుండి 13వ తేదీ వరకు ఆర్జిత కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్తు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

చారిత్రక ప్రాశస్త్యం :

క్రీ.శ 14వ శతాబ్దం నుండి శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలు ప్రారంభమైనట్టు శాసనాధారాల ప్రకారం తెలుస్తోంది.క్రీ.శ 1433వ సంవత్సరంలో చంద్రగిరిని పాలించిన విజయనగర రాజుల

మిగతా 3 లో

రూ.30 లక్షలు ఆశచూపి కిడ్నీ కొట్టేశారు

- బెజవాడలో రాకెట్ మురా మోసం బట్టబయలు..

టీ మీడియా జులై 8,విజయవాడ:



గార్లపాటి మధుబాబు వయస్సు 31 పెళ్లైంది ఇద్దరు పిల్లలున్నారు. గుంటూరు కేవిపి కాలనీలో ఉండే మధుబాబు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వాడు. కరోనా సమయంలో ఏం చేసిన కలిసి రాకపోవడంతో ఆటో వేసుకొని జీవనం సాగించాడు. అయితే ఈక్రమంలోనే పెద్ద ఎత్తున చేసిన అప్పులు తీర్చే మార్గం లేక సతమతం అయ్యాడు. అప్పటి నుండి రెండేళ్ల పాటు అప్పులు తీర్చటానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గత ఏడాది చివర్లో ఒకరిచ్చిన సలహాతో కిడ్నీ అమ్మి అప్పులు తీర్చాలని నిర్ణయించుకున్నాడు. ఈ సమయంలోనే బాషా అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. ఫేస్ బుక్ లో ఉన్న యాప్స్ ద్వారా కిడ్నీ అమ్మి డబ్బులు సంపాదించుకోవచ్చని సలహా ఇచ్చాడు. తాను కూడా కిడ్నీ అమ్ముకున్నట్లు చెప్పాడు. దీంతో మధుబాబు ఫేస్ బుక్ లోకి యాప్స్ ద్వారా కిడ్నీ అమ్మేందుకు సిద్ధం అయ్యాడు. అప్పుడే బాషా ద్వారా వెంకట్ అనే మరొక వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు కావాల్సిన వారికి కిడ్నీ ఇస్తే ముప్పై లక్షలు ఇస్తానని చెప్పాడు. దీంతో మధుబాబు కిడ్నీ ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. గత నవంబర్ నుండి మధుబాబు పేరు మీదన్న రికార్డులన్నింటిని వెంకట్ మార్చేశాడు. అప్పటి నుండి నెలవారి ఖర్చుల కింద కొత్త మొత్తాన్ని ఇచ్చారు. గత నెల పదిహేనో తేదిన విజయవాడలోని విజయా సూపర్ స్పెషాటిలీ ఆసుపత్రిలో కిడ్నీ ఆపరేషన్ చేశారు.అయితే అప్పటి వరకూ అతని మొత్తం లక్షా పదివేల రూపాయలు మాత్రమే ఇచ్చారు. కొద్దీగా కొలుకున్న తర్వాత మధుబాబు మిగిలిన డబ్బులు ఇవ్వాలంటూ వెంకట్ అడగటం మొదలు పెట్టాడు. అయితే రక్త సంబంధీకుడుగానే కిడ్నీ ఇచ్చావని నీకు డబ్బులు ఎందుకు ఇవ్వాలంటూ వెంకట్ ఎదురు తిరిగాడు. దీంతో మోసపోయానని తెలుసుకున్న మధుబాబు ఈ రోజు గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా ఇంకొకరు ఈ విధంగా మోసపోకుండా చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుకుంటున్నాడు.

రష్యాలో మోడీ పర్యటన..

- మాస్కోలోని ఓస్టాంకినో టవర్‌పై వెలిగిన భారత త్రివర్ణ పతాకం

టీ మీడియా జులై 8, మాస్కో:



భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల రష్యా పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భరంగా మోడీకి ఘన స్వాగతం పలికారు. మాస్కోలో దిగిన మోడీకి తొలుత ఉపప్రధాని డెనిస్ మంటురోవ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం విమానాశ్రయం నుంచి బయటకు రాగానే.. భారతీయులతో పాటు రష్యన్ డ్యాన్స్ ట్రూప్స్ సాంస్కృతిక నృత్యాలతో ప్రధానిని స్వాగతించారు. ఇందులో భాగంగా ఓ అమ్మాయిల బృందం 'రంగిలో మారో ఢోల్నా' అనే రాజస్థానీ పాటకు డ్యాన్స్ వేశారు. డ్యాన్స్ చేసింది రష్యన్ అమ్మాయిలే అయినా.. భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా దుస్తులు వేసుకుని, డ్యాన్స్ అదరగొట్టారు.తర్వాత ఐరోపాలో ఎత్తైన ఫ్రీ-స్టాండింగ్ నిర్మాణం అయిన మాస్కోలోని ఓస్టాంకినో టవర్‌ను భారత త్రివర్ణ పతాకంతో వెలిగిపోయింది. ఫిబ్రవరి 2022లో మాస్కో ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత మోడీ రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి. 2019లో ఫార్ ఈస్ట్ సిటీ వ్లాడివోస్టాక్‌లో జరిగిన ఆర్థిక సదస్సుకు హాజరైనప్పుడు రష్యాలో ఆయన చివరి పర్యటన చేశారు. ఇదిలా ఉండగా, పుతిన్ రాక రోజున ప్రధాని మోదీకి ప్రైవేట్ డిన్నర్ ఇవ్వనున్నారు. మరుసటి రోజు మోడీ పరస్పర చర్యలలో రష్యాలోని భారతీయ ప్రవాసులతో పరస్పర చర్చ ఉండనుంది. జూన్ 9న క్రెమ్లిన్‌లోని తెలియని సైనికుడి సమాధి వద్ద ప్రధాని పుష్పగుచ్ఛం ఉంచుతారు. ఆ తర్వాత, మాస్కోలోని ఎగ్జిబిషన్ వేదిక వద్ద ఉన్న రోసాటమ్ పెవిలియన్‌ను సందర్శిస్తారు. అంతకుముందు మోదీ పర్యటన సందర్భంగా వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడంపై చర్చలు జరపనున్నారు. .ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా ముందుగా రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ

నిర్వహించే 22వ వార్షిక సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌కు ఇతరు అగ్రదేశాలు కూడా ప్రతినిధ్యం వహిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ద్వైపాక్షిక సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ తరువాత తొలిసారి ఆస్ట్రియా పర్యటన చేపట్టనున్నారు ప్రధాని మోదీ. ఇంధనం, దేశ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు ఆకర్షణ, ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటకంతోపాటు ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రెండు దేశాల పరస్పర సహాయ సహకారాలపై దృష్టిపెట్టనున్నారు. గత పదేళ్లలో భారత్, రష్యా మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఇండియా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు పీఎం మోదీ.

తెలంగాణలో 35 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

- రెండేళ్ల పాటు పదవులలో కొనసాగనున్న ఛైర్మన్లు

టీ మీడియా, జులై8 , హైదరాబాద్:

పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్లకు ఎలాంటి మార్పు లేకుండానే వారిపేర్లనే సర్కార్ ప్రకటించింది %%% కొన్ని మార్పులు ఉంటాయని అప్పుడు ప్రకటించిన వాటిలో కొందరిని పేర్లు ఉండకపోవచ్చినని ప్రచారం జరిగిన నేపథ్యంలో అదే లిస్ట్ ప్రకటించడంతో తమ పేరు ఉండక పోవచ్చునని అనుకున్న వారు అమ్మయ్య అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఏకంగా 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ కారణంగా నిలిపివేసిన జీవోను టీజీ ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. ఛైర్మన్లుగా నియమితులైనవారు రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. ఖమ్మం జిల్లా నుంచి నలుగురికి కార్పొరేషన్ చైర్మన్లు దక్కడ విశేషం %%%ఖమ్మం నుంచి పదవులు పొందిన వారిలో రాయల నాగేశ్వరరావు (స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్) మువ్వా విజయ బాబు (ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్)నాయుడు సత్యం (హస్తకళలు) నూతి శ్రీకాంత్ (స్టేట్ కోటాలో బీసీ కార్పొరేషన్)లుగా పదవులు దక్కాయి..

కార్పొరేషన్ల ఛైర్మన్లు:

హౌసింగ్ కార్పొరేషన్-ఆర్. గురునాథ్ రెడ్డి,ఆర్యవైశ్య కార్పొరేషన్ - కాల్ప సుజాతగ్రంథాలయ పరిషత్ - ఎండీ రియాజ్,ఫారెస్ట్ డెవలప్ మెంట్ - పోడెం వీరయ్య,స్టేట్ ఎంప్లాయ్ మెంట్ ప్రమోషన్ ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్- ఎన్. గిరిధర్ రెడ్డి,మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్ - జనక్ ప్రసాద్, ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - ఎం.విజయబాబు,అర్బన్ ఫైనాన్స్ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కోఆపరేషన్ లిమిటెడ్ -చల్లా నరసింహారెడ్డి,శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ -కె.నరేందర్ రెడ్డి, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - ఇ. వెంకట్రామిరెడ్డి ,హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ -నాయుడు సత్యనారాయణ, మైనారిటీస్ కార్పొరేషన్ -ఎం.ఏ. జబ్బార్, రోడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - రాంరెడ్డి మల్రెడ్డి, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ -అనిల్ ఎరావత్,ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ - ఐతా ప్రకాశ్ రెడ్డి, పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ -నిర్మల జగ్గారెడ్డి (జగ్గారెడ్డి భార్య), బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - నూతి శ్రీకాంత్, ంాష్ట్ర సాంకేతిక సేవల అభివృద్ధి కార్పొరేషన్ - మన్నె సతీశ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ - ఎన్. ప్రీతమ్,షెడ్యూల్డ్ ట్రైబ్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - బెల్లయ్య నాయక్, గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - కె. తిరుపతి, మోస్ట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ -జె. జైపాల్, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ - పటేల్ రమేశ్ రెడ్డి, ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - బంద్రు శోభారాణి, ఫుడ్ కార్పొరేషన్ - ఎం.ఏ. ఫహీం, సంగీత నాట్య అకాడెమీ - అలేఖ్య పుంజల, తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్- కె. శివసేనా రెడ్డి, వికలాంగుల కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - ఎం. వీరయ్య, విత్తనాల అభివృద్ధి సంస్థ -ఎస్. అన్వేష్ రెడ్డి,వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ - కాసుల బాలరాజు, కోఆపరేటివ్ యూనియన్ - మనాల మోహన్ రెడ్డి,ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ - జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్స్ ఉత్పత్తిదారుల ఛైర్మన్ - జంగా రాఘవరెడ్డి, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర మత్స్య సహకార సంఘం ఛైర్మన్ - మెట్టు సాయి కుమార్.

గాంధీభవన్‌లో వైఎస్ జయంతి వేడుకలు

టీ మీడియా, జులై 8, హైదరాబాద్:

గాంధీభవన్‌లో వైఎస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అంటేనే గుర్తొచ్చే పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వైఎస్ చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు ఇప్పటికీ ఉపయోగపడుతోందని కొనియాడారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్షంలో రాణిస్తున్నారని.. ప్రధాని పదవికి అడుగుదూరంలో ఉన్నారన్నారు. ముందుగా వైఎస్ చిత్రపటానికి పూలు వేసి సీఎం రేవంత్ నివాళి అర్పించారు. వైఎస్ అప్పట్లో ఉమ్మడి రాష్ట్రానికి పీసీసీ హోదాలో ఉన్నట్లు చెప్పారు. ఇప్పుడు అదే హోదాలో తాను నివాళులు అర్పించడం గర్వంగా ఉందన్నారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, కేవీపీ తదితరులు కూడా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమని ధీమాగా చెప్పారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసితీరుతామని

మిగతా 3 లో

ఆర్టీసీ బస్సులో దొంగలు హల్‌చల్

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి బస్టాండ్‌కు నిత్యం సుమారు ముప్పై వేల నుంచి నలభై వేల మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిపోతుంటారు. అలాంటి బస్‌స్టేషన్లో రోజు రోజుకు దొంగల బెడద పెరిగిపోతుంది. సెల్‌ఫోన్లు, పర్సులు, బైకులు మాయం అయిన పట్టించుకోని ఆర్టీసీ అధికారులు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు నిత్యం సుమారు ముప్పై వేల నుంచి నలభై వేల మంది ప్రయాణికులు వచ్చిపోతుంటారు. అలాంటి బస్‌స్టేషన్లో రోజు రోజుకు దొంగల బెడద పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్సుల్లో మహిళల రద్దీ ఎక్కువ కావడంతో ఆర్టీసీ బస్సులో దొంగలు హల్‌చల్ చేస్తూ తమ పనిని సులువుగా చేసుకుంటూ పోతున్నారు. ఉచిత ప్రయాణంతో బస్సులో

మహిళా దొంగలు ఎక్కి డబ్బు ఉన్న వారి మీద నిఘ పెట్టి ప్రయాణికులను దోచుకుంటున్నారు. రెండు రోజుల క్రితం పెబ్బేరు మండలానికి చెందిన ఒక మహిళ కూలి నాలి చేసి వనపర్తిలో హాస్పిటల్ కు చూయించుకోవడానికి తన సంచిలో పదివేల రూపాయలు పెట్టుకొని పెబ్బేర్ లో బస్సు ఎక్కి మర్రికుంట కు వచ్చేసరికి దొంగలు దిగి పోయారు. కొత్త బస్టాండ్ కొచ్చి ఆ మహిళ డబ్బులు చూస్తే సంచిలో డబ్బులు లేవు కింద సంచి కట్ చేసి అందులో ఉన్న పర్సను కట్ చేయడం జరిగింది. ఆ మహిళ వనపర్తి లోని కొత్త బస్టాండ్ లో లబోదిబో అంటూ తిరిగి ఏమీ చేయలేక బస్సు ఎక్కి ఊరికి పోయింది. నిత్యం ప్రతిరోజు ఇలా దొంగతనాలు జరుగుతున్న ఆర్టీసీ అధికారులు నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బస్టాండ్లో దొంగల హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని బస్టాండ్ లో మైక్ ఏర్పాటు చేసి దొంగల నుంచి జాగ్రత్త ఏర్పాట్లను మైక్లో వివరించాలని ప్రయాణికులు కోరారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీలో చిరస్మరణీయంగా ఉంటాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సోమవారం సందర్భంగా హైదరాబాద్ మాదాపూర్ లో గల అయ్యప్ప సొసైటీలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి కేంద్రంలోనూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్, ప్రేమ్ యాదవ్, డి నాగేష్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సాయి చరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో పథకాలు అందించడం జరిగింది రూపాయికి కిలో బియ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ హాస్పటల్లో పేదలకు ఉచిత వైద్యం అందించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి తగ్గుతుంది వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ , వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మార్కెట్ కమిటీ చైర్మన్, వనపర్తి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళ, వికలాంగుల, మత్స్యకార సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు, ఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

పాఠశాలలో విద్యార్థులకు స్టేషనరీ వితరణ

- ప్రధానోపాధ్యాయులు షేక్ ఫరూక్ హుస్సేన్

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

రేచింతల పెద్ద నాగి రెడ్డి జ్ఞాపకార్థం, వారి పెద్ద కుమారుడు నాగేశ్వరరెడ్డి మనువడు భాను చందర్ రెడ్డి, మనువరాలు నిఖిత రెడ్డి లు అజ్జకొల్లు పాఠశాలలో చదువుతున్న 125 మంది విద్యార్థులకు అందరికీ లాంగ్ నోట్ బుక్స్, పెన్స్ ఇచ్చి తమ దాతృత్వం చాటుకున్నారు. దాత నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలిగి, బుద్ధిగా చదువుకోవాలని చదువులో ఎదురవుతున్న అనేక రకాలైన ఆటంకాలను అధిగమించి మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధిస్తూ అజ్జకొల్లు పాఠశాలకు వన్నె తేవాలని కోరారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన వసతుల కల్పనలో మా వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ ఫరూక్ హుస్సేన్, విద్యార్థులు, దాతల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు సత్యనారాయణ గౌడ్, శ్యాంప్రసాద్, లక్ష్మయ్య, రజిత, పద్మావతి లు కలసి నాగేశ్వర రెడ్డికి శాలువాతో సన్మానం చేశారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

టీ మీడియా, జులై 8, ధర్మారం :

మండల కేంద్రం లొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను అంబేద్కర్ కూడలి వద్ద వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను,కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగెల లింగయ్య, సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రేణుకా దేవి-రాజేశం గౌడ్, దేవి జనార్ధన్, బొల్లి స్వామి, చింతల జగన్మోహన్ రెడ్డి, కొత్త నర్సింహులు, సోగాల తిరుపతి, కరాటే వేణుమాధవ్, కాంపెళ్ళి రాజేశం, మణిశర్మ, పొన్నవేని స్వామి, కంసాని ఎల్లయ్య, దేవి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కర్నే తాండ లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించిన చిన్నారెడ్డి

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

ఖిల్లా ఘనపురం మండలం కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఈతో చర్చిస్తు మిగిలిపోయిన పనులని కావలసిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జయంతి వేడుకలు

టీ మీడియా, జులై 8, గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మక్కాన్సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటి సంతకం ఉచిత విద్యుత్ పై చేసి రైతుల పక్షపాతిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం, కేజీ టు పీజీ ఉచిత విద్య, ఇందిరమ్మ ఇల్లు, అభయహస్తం మహిళలకు పావలా వడ్డీ రుణాలు 108 అంబులెన్స్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఇల్లు కట్టుకోవడానికి 17,000 పట్టాలు ఇచ్చిన ఘనత రాజశేఖరరెడ్డిదే అన్నారు. ఇలాంటి ఎన్నో పథకాలు తీసుకువచ్చి పేదవారికి జీవితాలలో వెలుగు నింపిన మహోన్నతమైన నాయకుడు అని కొనియాడారు. తనకు కూడా షాప్ చైర్మన్ పదవి కల్పించి ఉన్నతమైన గుర్తింపునిచ్చిన గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. భౌతికంగా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ఎడిషన్ గోడపత్రిక ఆవిష్కరణ

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

మన చుట్టూ ఉన్న సమస్యలను సులభంగా పరిష్కరించే నూతన ఆవిష్కరణలపై తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేటివ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం ఐడిఓసీ లోని కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏం నగేష్ తో కలిసి 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ గోడపత్రిక ఆవిష్కరించారు. సాధారణ జీవనవిధానంలో వయసుతో సంబంధం లేకుండా వృత్తి, వ్యాపారాల్లో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను తమ స్వీయ ఆలోచనల ఆధారంగా స్థానికంగా ఉన్న పరికరాలతో నూతన వస్తువులను రూపొందించి ప్రదర్శించడమే దీని ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు వారి అద్భుతమైన ఆలోచనలు ప్రాజెక్టులను ఇందులో సమర్పించవచ్చని అన్నారు. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలకు ఆగస్టు 15న అవార్డు ప్రదానోత్సవం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా ఇన్నోవేషన్ మిత్ర పేరుతో ప్రత్యేక నిపుణుల్ని నియమించినట్లు చెప్పారు. మూడు నెలల కాలానికి (జులై-సెప్టెంబర్ 2024) వీరు ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసి, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు , గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.

జిల్లాలోని ఔత్సాహికులైన ఆవిష్కర్తలు 100 పదాలతో తాము రూపొందించిన ఇన్నోవేటర్ వివరాలు, నాలుగు ఫొటోలు, 2 వీడియోలు, ఆవిష్కర్త పేరు, వయస్సు, వృత్తి, గ్రామం, జిల్లా పేరుతో ఆగస్టు 3వ తేదీ లోపు 9100678543 నెంబర్కు వాట్సప్ ద్వారా పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ సెల్ జిల్లా సమన్వయకర్త శ్రీకాంత్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

- పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణం రాజీవ్ చౌక్ దగ్గర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరం. అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి వెనుకబడిన జిల్లా అయినా మహబూబ్నగర్ జిల్లాకు 7000 కోట్లు అందించి నీటి ప్రాజెక్టులకు పూర్తి కావడానికి ఎంతో దోహదం చేయడం జరిగింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 4 సంవత్సరాలలో పూర్తయితే లక్షల ఎకరాకలకు సాగునీరు అందుతుంది పంటలు పండడానికి ఉపయోగకరం అవుతుంది. చిన్నారెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, కోట్ల రవి,ఫిషరీస్ చైర్మన్ నందిమల్ల యాదయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, కమ్మర్ మియా,అక్తర్,కోళ్ల వెంకటేష్,రాగి వేణు, చీర్ల జనార్దన్,మండల అధ్యక్షులు నారాయణ,పెంటన్న యాదవ్, ఎద్దుల విజయ్ వర్ధన్ రెడ్డి,దివాకర్ యాదవ్, రోహిత్,వేనాచారి,కౌన్సిలర్ పద్మపరశురాం, మెంటపల్లి రాములు,అబ్దుల్లా, బాబా,దాసరాజుల భాస్కర్,ప్రవీణ్ రెడ్డి, సంజీవ్ సాగర్,జానకి రాముడు,ఇర్ఫాద్,ఎల్లయ్య,జానంపేట నాగరాజు,వెంకటేశ్వర్ రెడ్డి,మసీకొండ, నందిమల్ల రాములు,బాలరాజు, గడ్డం వినోద్,రాగి అక్షయ్,నరసింహ, అసిఫ్,కృపాకర్ రెడ్డి, సహదేవుడు, ఈశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మిద్దె శ్రీకాంత్,పెద్దమందడి గట్టురాజు,రాము,రణదీర్ రెడ్డి,రవి,సందీప్, మహేష్,రాంజీ,విజయ్,శివ, చిట్టెమ్మ,నాగార్జున, చరణ్,ఇర్ఫాన్, కుమార్, శివప్రసాద్, వెంకటేష్, రవి, దయాకర్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్సియల్ స్కూల్లో సమస్యలు పరిష్కరించాలి

- డీఎస్పీ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ

టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పిర్యాదు చేసిన ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మహారాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగవరం సమీపంలో గల అనూస్ ఆకాడమీ అద్దె భవనంలో కొనసాగుతూన్న పెద్దమందడి టిజీఎస్జబుల్ఆర్ఎస్ జేసి తెలంగాణ సంఘీక సంక్షేమ రెసిడెన్సియల్ బాలికల స్కూల్ జూనియర్ కళాశాల మెయిన్ రోడ్డులో గాలి వానలకు రక్షణగా రిక్వెస్ట్ బస్ స్టాప్ నిర్మాణం ఏర్పాటు చేయాలని, అలాగే ఏర్పాటు చేసిన బస్ స్టాప్ నుండి లోపల హాస్టల్ గేటు వరకు రోడ్డుకు రెండు వైపులా స్ట్రీట్ లైట్స్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, ప్రజావాణిలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. అలాగే వనపర్తి జిల్లా ఎస్పీకి ఆవరణ ప్రదేశంలో మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సిట్టింగ్ పెడుతున్నారు. మద్యం త్రాగినా తరువాత ఇష్టనుసారంగా అక్కడే ఖాళీ సిసాలు పగలగోడుతున్నారు. అధ్యాపక బృందం భయపడుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. కాబట్టి హాస్టల్ మెయిన్ రోడ్డు దగ్గర సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, రోజువారిగా పెట్రోలింగ్ చేస్తూ డ్యూటీ అధికారుల సంతకాల రిజిస్టార్ పెట్టాలని ప్రజావాణిలో వనపర్తి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కి వనపర్తి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మహారాజ్, ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్,వెంకటయ్య, కురుమన్న లక్ష్మణ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలొ పాల్గొన్న ప్రభుత్వ విప్

టీ మీడియా జులై 8ఎండపల్లి :

మండలం అంబారిపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75 వ వన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రజానికం కాలుష్యం లేని ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు అని, మైక్కల ధ్వార వర్షాలు కురుస్తాయని పక్షులు,జంతువులుకు మానవాళికి మేలు జరుగుతుంది అని నాటిన మొక్కలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలకు నీళ్ళు,ఎరువు అందించి చెట్లను పెంచాలని,మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అటవీ శాఖ అధికారులు కానీ గ్రామ పంచాయతీ సిబ్బంది కానీ ఆయా డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులు సైతం గ్రామస్తులు కూడ నాటిన మొక్కలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపత్రి శైలందర్ రెడ్డి గాజుల విజయ్ గెల్లు శ్రీనివాస్,,గుండేటి సందీప్ రెడ్డి, అటవీ శాఖ అదికారి పద్మ, అటవీ సిబ్బంది మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదుల దాడి..

టీ మీడియా జులై 8, జమ్మూకశ్మీర్ :

జమ్మూకాశ్మీర్‌లో వరుస ఉగ్రఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సోమవారం భారత ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. కథువా జిల్లాలోని మాచేడి ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఇదిలా ఉంటే.. రాజౌరీ వద్ద మార్గుకోట్ సైనిక శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. సైనికులు ఎదురుకాల్పులు జరపడంతో చీకట్లో ఉగ్రవాదులు పరారయ్యారు. వీరిని పట్టుకోవడానికి సైన్యం గాలింపు చేపట్టింది. మరోపక్క కుల్గామ్ జిల్లాలో రెండు రోజులుగా రెండు గ్రామాల్లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్లలో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు.

భోజనాలు చేస్తూ రాక్ కార్మికుల నిరసన

టీ మీడియా, జులై8 ,సామర్లకోట (కాకినాడ) :

ఉద్యోగంలో నుండి తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ %ఠ% రాక్ సిరామిక్ కార్మికులు చేస్తున్న ఆందోళన సోమవారంతో 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కంపెనీ గేటు ముందు కార్మికులు భోజనాలు చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నేత మాట్లాడుతూ రాక్ సిరామిక్స్ కంపెనీలో కార్మిక చట్టాలను కాలరాశారని అన్నారు. 18 ఏండ్ల క్రితం నుండి కంపెనీనే నమ్ముకొని పనిచేసిన సిరామిక్ కార్మికులను ఇప్పుడు అర్థాంతరంగా విధుల్లో నుండి తొలగించడం అన్యాయమన్నారు. కార్మిక శాఖ కూడా యజమానుల శాఖకు మద్దతు ఇస్తూ వ్యవహరించడం దుర్మార్గమని తెలిపారు. ప్రజాప్రతినిధులు కలుగజేసుకొని కార్మికులను కంపెనీ తిరిగి విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ఆందోళనను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్, చంద్రశేఖర్, గంగాధర్, సతీష్, రామకఅష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు, అర్జున్‌రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన కిసాన్ మోర్చా

టీ మీడియా , జులై 8, ఎండపల్లి:

కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఎండపల్లి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొయ్యడ రజనీకాంత్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందని రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుగా ప్రశ్నించి,రైతు భరోసా కింద15,000,వేల రూపాయలు కౌలు రైతులకు 12000,వేలు 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని లేని యెడల రైతుల పట్లా పోరాడుతామణి అన్నారు..ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,మండల అధ్యక్షులు హన్మంతరావు,మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్, మంచికట్ల రవి , మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం, బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్ ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి మెడిపెల్లి శ్రీను బూత్ అధ్యక్షులు ఆకుల మధుసూదన్ అట్ల జగన్మోహన్ రెడ్డి,కార్యకర్తలు మెడిపెల్లి రాజశేఖర్, నిమ్మ సంపత్,కోడిపుంజులు అంజి కొడిపుంజుల రవి పాల్గొన్నారు.

ఆర్ ఎఫ్ సి ఎల్ లో మొక్కలు నాటిన సీజీఎం

టీ మీడియా, జులై 8, గోదావరిఖని ప్రతినిధి:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవం సందర్భంగా ఆర్ ఎఫ్ సి ఎల్ ఎరువుల కర్మాగారంలో సిజిఎం సుధీర్ కుమార్ ఝా సోమవారం పండ్ల మొక్కలు, పర్యావరణాన్ని కాపాడే మొక్కలను నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ రామగుండం ఎరువుల కర్మాగారంలో ఎరువులు ఉత్పత్తితోపాటు పర్యావరణ పరిరక్షణ కై కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్సిఎల్

బాల కార్మికుల నిర్మూలనేది..?

- రోడ్లపై తిరుగుతున్న చిన్నారులు
- పరిరక్షణ కమిటీలెక్కడ..?
- పట్టించుకొని అధికారులు

టీ మీడియా జులై 8, ఆదిలాబాద్ :

బాల కార్మికులను పని పెట్టుకుంటే చర్యలు తప్పవు%ా% బాలల హక్కులను పరిరక్షించాలని అధికారులు పదేపదే చెబుతుంటారు. కాని వస్తావిక రూపం దీనికి భిన్నంగా ఉంది. బాలల దినోత్సవం, ఇతర కార్యక్రమాల్లో తప్ప మిగిత సమయాల్లో వారి గురించి పట్టించుకునే వారే లేరని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. బాలల హక్కుల కోసం ప్రత్యేకంగా బాలల పరిరక్షణ సమితి జిల్లాలో పని చేస్తుంది. అడపదడప దాడులు నిర్వహించి, బాల కార్మికులను నిర్మూలిస్తున్నామని, పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని తూతూ మంత్రంగా హెచ్చరిస్తున్నారే తప్ప కఠినంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. నిత్యం కార్మిక శాఖ, బాలల పరిరక్షణ సమితి, సీడబ్ల్యూసీ, చైల్డ్‌లైన్ బాల కార్మికులను గుర్తించి వారిని బడిలో చేర్పించాలి. అదే విధంగా పోలీసులు కూడా బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆపరేషన్ స్మైల్ కూడా చేపడుతున్నారు. ఆపరేషన్ ముస్కాన్‌ను ఎస్పీ ఆధ్వర్యంలో బాలల రక్షణ కోసం

నిర్వహించారు. ఇందులో బాల కార్మికులను గుర్తిస్తున్నప్పటికి పూర్తి స్థాయిలో నిర్మూలించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బాలల హక్కులు, బాల కార్మికుల నిర్మూలన కోసం ఆయా శాఖలు ప్రత్యేకంగా ఉన్న పోలీసులు లేనిదే వారు కూడా ముందుకు సాగడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నారు.

రోడ్లపై తిరుగుతున్న చిన్నారులు..

కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో పోషణలో చిన్నారులు రోడ్లపై తిరుగుతున్నారు. చెత్తచెదారాన్ని సేకరిస్తు దాన్ని విక్రయించి ఆదాయం పొందుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండలంలో ప్రస్తుతం బాలకార్మికులు కనిపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో హోటళ్లు, రోడ్లపై వీరు తిరుగుతున్నారు. నిత్యం అధికారులు వారిని చూసి కూడా చూడనట్టు వ్యవహరిస్తున్నారు. బాలల ప్రత్యేక రోజుల్లోనే అధికారులు వీరి హక్కుల గురించి మాట్లాడి నిర్మూలించే విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

బాలల పరిరక్షణ కమిటీలెక్కడ?

బాలల హక్కులను పరిరక్షించడానికి ప్రభుత్వం బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది. దీంతో పాటు చైల్డ్‌లైన్ కూడా పని చేస్తుంది. వీరు జిల్లా కేంద్రంలోనే ఉంటున్న ఇక్కడ గల్లీల్లో చెత్త ఎరుకుంటు తిరుగుతున్న బాల కార్మికులు కనిపించడం లేదా అని ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టిపట్టనటు వ్యవహరిస్తు న్నారని జనాలు అంటున్నారు. పట్టణంలో ఏ కాలనీలో చూసిన బాల కార్మికులు భూజాలకు గొనే సంచులు ధరించి చెత్త ఎరుకుంటు కనిపిస్తారు. ఈ విషయం అధికారులకు తెలిసిన కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కానీ పరిస్థితి. రేపటి దేశ భవిష్యత్తు ఇలా రోడ్లపై తిరుగుతూ ఉంటే అధికారులు ఎం చేస్తున్నారు..? వారి నిర్లక్ష్యం కారణంగా ఆడుకుంటు చదువుకోవాల్సిన వయస్సులో కుటుంబ పోషణ కోసం రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఉంది. ప్రభుత్వాలు ప్రచారానికే చేసే అర్భాటం కన్న వారికి సరైన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

సీఎం రేవంత్ జిల్లాల టూర్ ఖరారు..

- నేడు మహబూబ్ నగర్ జిల్లా నుంచే తొలిపర్యటన..

టీ మీడియా, జులై 8 , హైదరాబాద్:

సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల టూర్ షురూ కానుంది. పాలమూరు జిల్లా నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్నారు. గ్రామానాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. తెలంగాణలో అధికారం చేపట్టాక సీఎం రేవంత్ రెడ్డి తనదైన దూకుడును ప్రదర్శిస్తున్నారు. మొన్నటి వరకూ పార్లమెంట్ ఎన్నికల హడావిడిలో గడిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పరిపాలన, అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా తానే స్వయంగా తెలంగాణలోని జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. మొన్న వరంగల్?లో పర్యటించిన సీఎం రేవంత్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మరో హైదరాబాద్?గా వరంగల్ ను తీర్చిదిద్దుతానంటున్నారు. అదే క్రమంలో ఇప్పుడు తన సొంత జిల్లా పాలమూరు నుంచి జిల్లాల టూర్ ప్రారంభిస్తున్నారు. ఈనెల 9న మహబూబ్‌నగర్ కి వెళ్లనున్నారు సీఎం రేవంత్. జిల్లా అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్ట్‌లు, విద్యా, వైద్యంపై రివ్యూ చేస్తారు. సీఎం రివ్యూలో ఉమ్మడి జిల్లాలోని ఐదుగురు కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారు.సీఎం పర్యటన నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో పర్యటించారు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ. తానే దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాట్లు చెప్పారు. ఇక మహబూబ్ నగర్ జిల్లా జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న 1000 పడకల ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను పరిశీలించారు మంత్రి దామోదర్ రాజనరసింహ. ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి హాస్పిటల్ పనులను, పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సర్కారు దవాఖానాను ప్రతి పేదవాడు ఓన్ చేసుకునేలా మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు మంత్రి. కొత్తగా నిర్మిస్తున్న ఆస్పత్రిలో సుమారు 600కు పైగా ఉద్యోగాల భర్తీ చేయాల్సి ఉందన్నారు. దానిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ స్థాయి నుంచి వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు మంత్రి. సీఎం పర్యటనలో ఉమ్మడి జిల్లాలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో చర్చిస్తామన్నారు మంత్రి దామోదర్.

భగవద్గీత పుస్తకాల పంపిణీ

టీ మీడియా జులై 8ధర్మారం:

మండల కేంద్రంలో ఎన్ ఆర్ ఐ కోలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఇంచార్జ్ నాగరాజు అధ్యక్షణ సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో సనాతన ధర్మ ప్రచార సమితి నిర్వహణలో ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సహకారంతో భగవద్గీత నేటి ఆవశ్యకత,విశ్వశాంతికి పరిష్కారాలు చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు స్థానిక శ్రీ కోదండ రామాలయం గుడి నుండి మార్కెట్ కమిటీ యార్డు వరకు శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా,కరీంనగర్ బొమ్మకల్ లోని శ్రీ పరంధామ ఆశ్రమ పంచముఖ హనుమాన్ పీఠాధిపతి పరబ్రహ్మ నందగిరి స్వామీజీ,మంచిర్యాల జిల్లా రోటిగూడెంకు చెందిన శ్రీహరి మౌన స్వామి ముఖ్య అతిథులుగా హాజరై శ్రీమద్భగవద్గీత ఆవశ్యకతను భక్తులకు వివరించి సనాతన ధర్మం కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు భగవత్ గీత పుస్తకం చదువుకోవాలని పిల్లలకు సైతం చిన్ననాటి నుండి భగవద్గీత చదవడం అలవాటు చేయాలనీ తద్వారా వారు మంచి నడవడితో పాటుహిందూ ధర్మాన్ని కాపాడుతారు అని భక్తుల కు భోదించారు.తదానంతరం భగవద్గీత పుస్తకాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులు దామోదర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, వైస్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, పతంజలి యోగ గురువు మంజుల సుధాకర్, నిర్వాహకులు వేల్పుల నాగరాజు, జంగ మహేందర్, కొలుముల గంగన్న, పాలకుర్తి రేణుక - రాజేశం,ఓరెం చిరంజీవి, ఎలగందుల అశోక్, తన్నీరు రాజేందర్,మామిడిశెట్టి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్,ఆవుల లత, భక్తులు పాల్గొన్నారు.

10 నుండి 12వ తేదీ వరకు

(మొదటిపేజీ తరువాయి....)

వంశానికి చెందిన రెండవ దేవరాయ తిరుమలలో క్రమపద్ధతిలో వేదపారాయణం చేసేలా ప్రణాళిక రూపొందించారు. ఇది బహుళ ప్రజాదరణ పొందింది. ఈ విషయాన్ని ఆలయాధికారి తెలుసుకుని సిద్ధకోట్టె అని పిలవబడే శ్రీనివాసపురానికి(ఇప్పుడు శ్రీనివాసమంగాపురం) చెందిన 24 మంది మహాజనులను స్వామివారి ఆస్థానంలో వేదాలను పారాయణం చేసేందుకు నియమించారు. దీనికి ఆమోదం తెలిపిన రాజుగారు ఇందుకయ్యే ఖర్చు కోసం తన రాజ్య పరిధిలోని సిద్ధకోట్టె గ్రామం నుండి రాజ్య భాండాగారానికి వచ్చే సొమ్ములో అర్ధ భాగాన్ని మంజూరు చేశారు.అనంతరం శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల మనవడైన శ్రీ తాళ్లపాక చిన తిరుమలాచార్యులు శ్రీ కళ్యాణ వేంకటేశ్వరుడి ఆలయానికి జీర్ణోద్ధరణ చేసి స్వామివారికి పూజలను తిరిగి ప్రారంభించారు. ఈ క్రమంలో క్రీ.శ 1540లో చంద్రగిరిని పాలించే అచ్యుతరాయలు మంగాపురం గ్రామాన్ని సర్వమాన్య అగ్రహారం(పన్నులేని భూమి)గా శ్రీ తాళ్లపాక చిన తిరుమలాచార్యులకు అందజేశారు.అనంతరం క్రీ.శ 1780లో ముస్లిం రాజులు ఈ ఆలయాన్ని లూటీ చేశారు. ఆలయ ప్రధాన రాజగోపురం, గర్భాలయ గోపురం, విగ్రహాలను పూర్తిగా ధ్వంసం చేశారు. పాక్షికంగా ధ్వంసమైన కొన్ని విగ్రహాలు ప్రస్తుతం చంద్రగిరికోటలో భారత ప్రభుత్వ పురావస్తు శాఖ సంరక్షణలో ఉన్నాయి. 1920వ సంవత్సరంలో బ్రిటీషు ప్రభుత్వం ఈ ఆలయాన్ని జాతీయ పురాతన కట్టడంగా గుర్తించి భారత ప్రభుత్వ పురావస్తు శాఖ పరిధిలోకి తెచ్చింది. అప్పటి నుండి ఈ ఆలయం భారత ప్రభుత్వ పురావస్తు శాఖ రక్షిత కట్టడాల జాబితాలో ఉంది.

తరువాత 1940వ సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రం కాంచీపురానికి చెందిన మధ్వ బ్రాహ్మణుడు సుందరరాజ మంగాపురానికి వచ్చి శ్రీనివాసుడు తనకు కలలో కనిపించాడని తెలిపారు. "శ్రీనివాసమంగాపురంలో ఉన్న నాకు ధూపదీప నైవేద్యాలు కరువయ్యాయి. నా ఆలయానికి పూర్వ వైభవం కల్పించు" అని స్వామి ఆదేశించారని వివరించారు.అనంతరం గ్రామపెద్దలైన వెంకటకృష్ణయ్య, నరసింగాపురం రెడ్డివారి నాథమునిరెడ్డి, గుర్రప్ప ఆచారి మరియు తొండవాడ మొగిలి సుందరరామిరెడ్డి తదితరులను సుందరరాజ కలిసి స్వామివారు తనకు కలలో కనిపించిన విషయాన్ని వివరించి సాయం చేయాలని కోరారు. ఆ సమయంలో ఆలయం మొత్తం ముళ్లపొదలు, చీమలపుట్టలు, విషపు కీటకాలు, పాములతో నిండి గోపురాలు కూలిపోయే స్థితిలో ఉండేది. గ్రామపెద్దల సాయంతో సుందరరాజ ముళ్లపొదలు, చీమలపుట్టలను తొలగించి ఆలయాన్ని పరిశుభ్రం చేశారు. స్వామివారు కలలో సూచించిన విధంగా 1940 జులై 11న ఆషాడ శుద్ధ షష్ఠి రోజున తొలిపూజ చేశారు.అదేవిధంగా అర్చకుడైన సుందరరాజకు స్వామివారు కలలో కనిపించి చెప్పిన విధంగా టీటీడీ అప్పటినుండి నిత్యపూజా కైంకర్యాలు నిర్వహిస్తోంది. అలాగే మొదటి పూజను నిర్వహించిన ఆషాడ శుద్ధ షష్ఠి రోజున "సాక్షాత్కార వైభవం" పేరిట టీటీడీ ప్రతి ఏడాదీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ ఉత్సవాన్ని బ్రహ్మోత్సవాల కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి టీటీడీ నిర్వహిస్తుండడం విశేషం.

గాంధీభవన్‌లో వైఎస్ జయంతి వేడుకలు

(మొదటిపేజీ తరువాయి...)

భట్టి విక్రమార్క మరోసారి ప్రకటించారు. కాంగ్రెస్‌ను వీడిన నేతలందరినీ తిరిగి ఆహ్వానిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడిన పాతనేతలంతా మళ్లీ పార్టీలోకి తిరిగి రావాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భట్టి చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నట్టు చెప్పారు. భట్టి వ్యాఖ్యలను పీసీసీ చీఫ్‌గా సమర్థిస్తున్నానన్న రేవంత్.. కాంగ్రెస్‌ను వీడిన నేతలంతా తిరిగి రావాలని కోరారు. అందరం కలిసి రాహుల్‌ని ప్రధానిని చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. పార్టీవీడిన నేతలకు.. వైఎస్ జయంతి వేడుకలే వేదికగా సీఎం, డిప్యూటీ సీఎంలు వెల్‌కమ్ చెప్పారు. అంతా కలిసి పనిచేద్దామంటూ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఫిరాయింపులు పీక్స్‌లో కొనసాగుతున్న వేళ.. ఇద్దరు కీలక నేతలు చేసిన ఈ కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో కాక పుట్టిస్తున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్‌కు పదునుపెట్టిన కాంగ్రెస్.. మరిన్ని చేరికలకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.

డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనికి

టీ మీడియా జులై 8,ఎండపల్లి:

మండలం రాజారాం పల్లి గ్రామంలొ సి ఐ రాం నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనికి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపారాదుని వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని డ్రగ్స్ కు బానిస కావద్దని గంజాయిని నిర్ములించాలని ఎవరి దగ్గర వున్నా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలొ ఎస్ ఐ ఉమా సాగర్,, ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అధిల్ సిబ్బంది పాల్గొన్నారు.

16 ఏళ్ల క్రితం వైఎస్ఆర్ క్రమబద్ధీకరించిన ఇళ్లు కూల్చివేత

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

టీ మీడియా, జులై8 , హైదరాబాద్:

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లోని భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా లేఖ రాశారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇళ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ జరిపించాలని సూచించారు. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తోన్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండని ముఖ్యమంత్రికి సూచించారు. లేదంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవన్నారు.

ఇదీ జరిగింది..

అమాయక ప్రజలకు ఈ ప్లాట్లను అమ్మింది కాంగ్రెస్ నాయకులు రాందాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబమని తెలిపారు. 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ ప్లాట్లను క్రమబద్ధీకరించారని తెలిపారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్వోసీ జారీ చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలామంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇళ్లను నిర్మించుకున్నట్లు చెప్పారు. కానీ సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇళ్లను ఈ రోజు కూలగొట్టించారని మండిపడ్డారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిప్రియ, సత్యనారాయణపురం కాలనీ ప్లాట్ల యజమానుల సమస్యను శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 118 జీవో పరిధిలో చేర్చి ప్లాట్ ఓనర్స్‌కు మేలు చేసిందన్నారు. కానీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అమాయక ప్లాట్ ఓనర్స్ ఇళ్లను కూల్చివేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయమని హెచ్చరించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక వెంటనే ఆ ప్లాట్ ఓనర్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.తమ పార్టీకి చెందిన మేయర్ జక్క వెంకట్ రెడ్డిని, కార్పొరేటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. మేం కూడా ఇలా వేధించాలనుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్లీ వడ్డీ సహా చెల్లిస్తామని హెచ్చరించారు. తమ నాయకులను, మేయర్‌ను, కార్పొరేటర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

108 మంది పోలీస్ అధికారులను తొలగించాం

- కేరళ సీఎం విజయన్

టీ మీడియా, జులై8 , కేరళ :

నేర సంబంధిత కార్యకలాపాలకు పాల్పడిన పోలీస్ అధికారులపై కేరళ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని సీఎం పినరయి విజయన్ తెలిపారు. 2016 నుంచి 2024 మే 31వరకు 108మంది పోలీస్ అధికారుల్ని విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించారు. నేరపూరిత నేపథ్యం కలిగిన అధికారులపై తీసుకున్న చర్యలకు సంబంధించి అసెంబ్లీలో వచ్చిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. '2016 నుంచి 2024 మే 31 వరకు 108 మంది పోలీస్ అధికారుల్ని డిస్మిస్ చేశాం. అవినీతి, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు, మాఫియాతో సంబంధాలకు పాల్పడుతున్న అధికారుల్ని నిశితంగా పరిశీలిస్తున్నాం. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం" అని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలో గూండాలు, మాఫియా హింసలు పెరిగిపోతున్నాయన్న విపక్షాల ఆరోపణలపైనా స్పందించారు. అలాంటి ముఠాలను నిఘా విభాగం నిరంతరం పర్యవేక్షిస్తోందని.. వారిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ బృందాన్ని (ఎస్ఏజీఓసీ) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. హెూంశాఖను సైతం నిర్వహిస్తున్న సీఎం విజయన్.. ఇంటెలిజెన్స్ విభాగం అధికారుల పని తీరును ప్రశంసించారు. రాజకీయ, మతపరమైన దాడులు, బెదిరింపులను గుర్తించి అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని.. అలప్పుళ, పాలక్కడ్‌లలో రాజకీయ హత్యలు జరిగిన వెంటనే రాష్ట్రంలో శాంతి వాతావరణం నెలకొల్పేందుకు తగిన చర్యలు చేపట్టారన్నారు.

మావోయిస్టు నేత మహ్మద్ హుస్సేన్ అరెస్ట్

టీ మీడియా, జులై8 , రామగుండం :

రెండు నెలల నుండి మావోయిస్టు బావాజలన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశం మరియు సి కా స పునర్నిర్మాణం కొరకు మావోయిస్టుపార్టీ సానుభూతి పరులు కోల్ బెల్ట్ ఏరియాలో కరపత్రాలు విడుదల చేస్తున్నారని ధీనిపై పూర్తిస్థాయి విచారణ కొరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆదేశాల మేరకు ఎగ్గడి భాస్కర్ డి .సి .పి మంచిర్యాల గారి ఆధ్వర్యంలో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేయటం జరిగినది.ఈ క్రమంలో కొందరు వ్యక్తులు సి కా స పునర్నిర్మాణం కోసం మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరేయ లలో తిరుగుతున్నారన్న సమాచారం మేరకు ఏ. రవి కుమార్ ఏసీపీ బెల్లంపల్లి , . శశిధర్ రెడ్డి సీఐ మందమర్రి ,. రాజశేఖర్ ఎస్ఐ రామకృష్ణాపూర్ వారి యొక్క సిబ్బంది తో రామకృష్ణాపూర్ మందమర్రి ప్రాంతంలో పెట్రోలింగ్ చేయమనీ ఆదేశించగా సీఐ మందమర్రి, మైన్ రోడ్డు ప్రాంతంలో పెట్రోలింగ్ చేయుచుండగా ఒక వ్యక్తి నల్లటి బ్యాగు భుజానికి వేసుకొని కనిపించగా అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా అతడు అక్కడినుండి పారిపోతుండగా అతనిని ఆపి పట్టుకొని అతని వద్ద బ్యాగును చెక్ చేయగా ఆ బ్యాగులో మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు బ్యాగులో ఉన్నవి . వెంటనే మందమర్రి సిఐ గారు బెల్లంపల్లి ఏసిపి గారికి సమాచారం ఇవ్వగా బెల్లంపల్లి ఏసిపి వచ్చి అతన్ని విచారించగా తన పేరు మహ్మద్ హుస్సేన్ ఏ సుధాకర్ ఏ రమాకాంత్ మావోయిస్టును అని నేను జమ్మికుంట నివాసస్థుడు అని చెప్పినాడు. పంచనామా నిర్వహించీ అతని బ్యాగులో ఉన్నా మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు మరియు సెల్ ఫోన్ అతని వద్ద నుండి సీజ్ చేసి ,అతన్ని కస్టడీకి తీసుకోవడం జరిగింది.

నిందితుని గత నేరా నేపథ్యం...

మహ్మద్ హుస్సేన్ ఏ సుధాకర్ ఏ రమాకాంత్ జమ్మికుంట నివాసస్థుడు 1978 నుండి 1981 వరకు2 మైన్ జనరల్ మాజ్దూర్ గా పనిచేసి మావోయిస్టు భావజాలాలకి ఆకర్షితుడై సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి మావోయిస్టు పార్టీలో చేరి వివిధ హెూదాలలో పనిచేస్తూ ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్గా ఎదిగినాడు. ఇతను సికాస వ్యవస్థాపక సభ్యుడిగా సి. కా. స సి ఓ గా పనిచేసినాడు. ఆ కాలంలో ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లో సుమారు 28 క్రిమినల్ కేసులు నమోదయి గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినాడు. చివరిసారిగా 2009లో ఝార?ండ్ రాష్ట్రంలో బొకారో జిల్లాలో అరెస్టై 2013 వరకు జైలు జీవితం గడిపి బయటకు వచ్చినాడు. ఇతనికి మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ చంద్రన్న,బండి ప్రకాష్ ఏ ప్రభాత్ లు డబ్బులు పంపించి కోల్బెల్ట్ ఏరియాలో సికాస పునర్నిర్మాణానికి కృషి చేయవలసిందిగా ఆదేశించినారు. అందులో భాగంగానే 2020 సంవత్సరం నవంబర్ లో క్యాతనపల్లి గ్రామానికి చెందిన గురజాల రవీందర్ ఇంటిలో సి సి మెంబర్స్ వారణాసి సుబ్రహ్మణ్యం మరియు వారణాసి విజయలక్ష్మి మరికొంత మంది తో సమావేశమై ,అట్టి సమావేశంలోని తీర్మణాలకు అనుగుణంగా మహ్మద్ హుస్సేన్ కోల్ బెల్ట్ ఏరియాలో సి కా స పునర్నిర్మాణానికి ప్రయత్తం చేస్తున్నాడు. Cr No:55 /2021 U/Sec 120.120(b)r/w 34 IPC Sec 10.13.18.18(b) UAP Act రామకృష్ణాపూర్ లో నిందితుడుగా ఉన్నాడు.

వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి

- మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రం అందజేసిన జేఏసీ

టీ మీడియా జులై 8, నల్గొండ :

గ్రామ రెవెన్యూ వ్యవస్థను మళ్లీ ప్రవేశపెట్టి ఇతర శాఖలలో సర్దుబాటు చేసిన వీఆర్వోలను తిరిగి రెవిన్యూ శాఖలో సర్దుబాటు చేయాలని తెలంగాణ రెవెన్యూ ఆఫీసర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.గత ప్రభుత్వం ఆశాస్త్రీయ పద్ధతిలో వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని ఆరోపించారు. వీఆర్వోలను రద్దు చేయడంతో గ్రామాలలో విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని, గ్రామాలలో ఖరీదైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని, సంక్షేమ పథకాల అమలు అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 121 రద్దుచేసి ఇతర శాఖలలోకి బదిలీ అయిన వీఆర్వోలు అందరినీ రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని మంత్రిని కోరారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ వీఆర్వో జేఏసీ జిల్లా అధ్యక్షుడు పగిళ్ల వెంకటయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జిల్లా వెంకటేశం, పగిడిపాటి ప్రసాద్, బుడిగపాక యాదయ్య, ఏర్కచర్ల వెంకన్న, కోశాధికారి ఎండి ముబిన్ అహ్మద్, ఎస్ కే జాన్, పల్లె శ్రీనివాస్, ఎం యాదయ్య, పి. గోపి, రామస్వామి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- కృష్ణ సాగర్ ను ఘనంగా సన్మానించిన ముత్తూట్ ఫిన్ కార